మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

16.5.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 19 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


## చెన్నైకి లక్నో ఝలక్




సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
[illegible]
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# 2034 వరకు నేనే సీఎం

## ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
## రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
## రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
## సీఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు



**జనతా న్యూస్, హైదరాబాద్,మే15 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం

మిగతా 2 లో

### తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్
**సీఎం రేవంత్‌కు అందించిన నోరి**
**ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సీఎం కితాబు**



3

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

## లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
### ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి.


03

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

**ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు**
**నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర**
**మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## భూగర్భ జలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు


02

**త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి**
**నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది**
**ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.

## పెట్రో ధరల పెంపు అనివార్యం

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు**
**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.


03




### నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల
**జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు**
**వివరాలు వెల్లడించిన ఎన్‌టీఏ**

.. వివరాలు 4లో

### తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు
**కేశరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు**

.. వివరాలు 2లో




## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

**జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం**
**గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**
**జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం**
**పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

03

పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు.

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

**సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి**



02

ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు.




## జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

**రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ**
**దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**
**త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి**

02

తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.



### హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు
**రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి**
**అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**

.. వివరాలు 2లో

# బండి భగీరథ ఫోక్సో కేసు

## సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం

## గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

**హైదరాబాద్,మే15 :** బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్‌ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

## రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ

## దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

## త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి




**సంగారెడ్డి :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

## సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

**హైదరాబాద్,మే15 :** ఎస్‌ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్‌ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

## కేశరావు చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,మే15 :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# 2034 వరకు నేనే సీఎం

మొదటి పేజీ తరువాయి

ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి
నైతికిత నిరూపణలకు ఇదే సమయం: రేవంత్



హైదరాబాద్,మే15(ఆర్ఎన్ఎ): పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పారిపోవడం తప్పు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని.. అలా చేస్తే ఆయన గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఎలాంటి కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని.. పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని చెప్పారు. బండి సంజయ్ కింది నుంచి కష్టపడి పైస్థాయికి వచ్చారని.. కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని సీఎం అన్నారు. తప్పయినా.. ఒప్పయినా ఆయన నిలబడి సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే కుమారుడిని పీఎస్‌లో అప్పగించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పనే విషయాన్ని విచారణ అధికారులు తేలుస్తారన్నారు.

## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

### సీఎం రేవంత్‌కు అందించిన నోరి

### ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సీఎం కితాబు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేడు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ . పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.
హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

### రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,మే15 :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ లో సూమారు



123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

### త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి

### నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది

### ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,మే15 :** భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ
సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్ధవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియంత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ



జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బుడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమిటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు,అపార్టుమెంట్లు,ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు. జాతీయ హైడ్రాలోజి ప్రాజెక్టు అమలులో ఉత్తమ పనితీరు కనబర్చిన శాఖల్లో తెలంగాణా గ్రౌండ్ వాటర్ విభాగం ఒకటిగా గుర్తింపు పొందడం అభినందనీయమని, ఇకపై భూగర్భ జలాల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు తో మరిన్ని సత్ఫాలితాలూ సాధించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధిక వినియోగ ప్రాంతాల్లో భూగర్భ జలాల వినియోగంపై నియంత్రణలు కఠినతరం చేయడంతో పాటు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను మెరుగుపరచాలని, భూగర్భ జలాల వినియోగంపై శాఖల మధ్య సమన్వయంతో నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి భూగర్భ జలాల కమిటీల సమావేశాలను జిల్లా కలెక్టర్లు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. భూగర్భ జలాల వినియోగం, రీచార్జ్ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తాజా భూగర్భ జలాల అంచనాల్లో అధిక వినియోగ ప్రాంతాలుగా గుర్తించిన గ్రామాల వివరాలను జిల్లా యంత్రాంగానికి అధికారికంగా పంపించి, అక్కడ కొత్త బోర్‌వెల్ తవ్వకాలు మరియు అదనపు భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భూగర్భ జలాల ఒత్తిడి అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోనే ఎనిమిది మండలాలు అధిక వినియోగ కేటగిరీలో ఉన్నాయని వెల్లడించారు. ఇసుక తవ్వకాల అనుమతులకు ముందు భూగర్భ జలాల శాఖతో తప్పనిసరిగా సంప్రదింపులు జరపాల్సిన అవసరంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. భూగర్భ జలాల మట్టాన్ని మెరుగుపరచడానికి భూగర్భ జలాల శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పరిశ్రమల శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

**జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం**

**గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

**జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం**

**పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్,మే15 :** పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఎఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్దిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ూష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

**ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు**

**నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర**

**మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**మహబూబ్‌నగర్,మే15 :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్టకు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్ల ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఅర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్య నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆర్ఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చాతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్టలపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ÷-రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరోపించా రు. పాలమూరు ప్రాజెక్ట్ మీద కనీసం రివ్యూ చేయకపోవ డం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్ట్ ఆపాలని చూసినా 90 శాతం పనులు పూర్తి చేసి ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చి ఉంటే 5 నెలల్లోనే పాలమూరును పూర్తి చేసే వాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రిజర్వయర్లు నింపుకునేందుకు అవకాశం ఉండేదని, పాలమూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.

# ఆదివారం నుంచి అధిక జేష్టమాసం

**పెళ్లిళ్లు తదితరాలకు నెలపాటు విరామం**

**శుభముహూర్తాలకు బ్రేక వేళ తగ్గిన బంగారం ధరలు**

**విజయవాడ,మే15 :** అధిక జేష్టమాసంతో శుభముహూర్తాలు అయిపోయాయి. మరో నెలరోజుల తరవాతనే పెళ్లి తదితర ముహూర్తాలకు ఛాన్స్ ఉంది. గురువారం నుంచి అన్నిరకాల శుభ ముహూర్తాలు

ముగిసాయని పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరి నుంచి మే 13 వరకూ తెలుగు లోగిళ్ళను వివిధ రకాల శుభకార్యాలతో కళకళలాడాయి. ఇప్పుడు ముహూర్తాలు నెల రోజుల పైబడి లేవని సెలవిచ్చారు. ఆదివారం నుంచి అధిక జ్యేష్ట మాసం రానుండడంతో జూన్ 20 వరకూ మంచి రోజులు లేవని పురోహితులు చెపుతున్నారు. జూన్‌లో చివరి 8 రోజులు మంచి ముహూర్తాలున్నాయని పండితులు వివరిస్తున్నారు. జూలైలో మరో నాలుగు రోజులు మాత్రమే ముహూర్తాలున్నాయిని ఆ తరువాత చతుర్మాసం తదితర కారణాలతో ఆగస్టులో 11 రోజులు, సెప్టెంబరులో 4, అక్టోబరులో మరో 4 రోజులు మాత్రం ముహూర్తాలున్నా చతుర్మాసం అడ్డొస్తోందని పురోహితులు అంటున్నారు. ఆ తరువాత నవంబరులో కార్తీక మాసం కారణంగా 11 రోజులు, డిసెంబరులో మరో 14 రోజుల్లో కూడా అనువైన ముహూర్తాలున్నాయంటున్నారు. దీంతో పెళ్లిళ్లపై ఆధారపడ్డ వారు ,ఇతర కార్యక్రమాలపై ఆధారపడ్డ వారికి ఖాళీగా ఉండాల్సిన ఆగత్యం ఏర్పడింది. కారణం ఏదైనా భారత్‌లో బంగారం ధరల ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, కేంద్రం దిగుమతి సుంకాల పెంపు నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో భారీ కోత కనిపించింది. గుడ్ రిటర్న్సు వెబ్‌సైట్ ప్రకారం, శుక్రవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,090కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో ఏకంగా రూ.2,240ల మేర కోత పడింది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,46,750కు చేరుకుంది. నిన్నటితో పోలిస్తే ధర రూ.2,050ల మేర తగ్గింది. నగరంలో వెండి ధరలో కూడా రూ.10 వేల కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,63,390గా ఉంది. ఢిల్లీలో రూ.1,60,240గా, ముంబైలో రూ.1,60,090 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,49,500గా, ఢిల్లీలో రూ.1,46,900గా, ముంబైలో రూ.1,46,750గా ఉంది. చెన్నై సహా పలు నగరాల్లో వెండి దర రూ.3.05 లక్షల వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే దేశంలో కిలో వెండి ధర రూ.10 వేల మేర తగ్గింది.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మే15 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**మే 18 -23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలు**

**బ్రోషర్‌ను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్,మే15 :** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మే 18 నుంచి 23 వరకు తెలంగాణ వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక బ్రోషర్‌ను పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక, పురావస్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్ పాల్గొన్నారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 18న హైదరాబాద్‌లోని స్టేట్ మ్యూజియంలో మంత్రి జూపల్లి ఈ పర్యాటక వారోత్సవాలను మధ్యాహ్నం ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని చారిత్రక వారసత్వ సంపద, సంస్కృతి, ఎకో–టూరిజం ప్రదేశాలను ప్రమోట్ చేయడంతో పాటు, పర్యాటక రంగం ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ÷ూషా సాంస్కృతిక శాఖ, పురావస్తు (హెరిటేజ్) శాఖ, నిథమ్ సంస్థల సమన్వయంతో పర్యాటక శాఖ ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా హెరిటేజ్ వాక్‌లు, పర్యాటక అవగాహన సదస్సులు, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లతో సమావేశాలు, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో పర్యాటక రంగానికి తిరుగులేని ఆదరణ ఉందన్న మంత్రి.. ప్రపంచ ప్రసిద్ధ రామప్ప దేవాలయం, నాగార్జునసాగర్, బుద్ధవనం, ఆలంపూర్ జోగులాంబ ఆలయం, లక్నవరం చెరువు, బొగత జలపాతం, పైగా సమాధులు, రేమండ్స్ టూంబ్స్, గన్‌ఫౌండ్రీ, ఖజానా బిల్డింగ్, పానగల్ మ్యూజియంతో పాటు వరంగల్‌లోని చారిత్రక కట్టడాలు స్వదేశీ, విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని కొనియాడారు. మౌలిక వసతుల కల్పన, వారసత్వ సంపద పరిరక్షణ, సాంస్కృతిక పర్యాటక ప్రచారం, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో పర్యాటక రంగాన్ని సమీకృతంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతితో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా జానపద కళా ప్రదర్శనలు, పేరిణి, శాస్త్రీయ నృత్యాలు, సాహిత్య కార్యక్రమాలు, సంగీత కచేరీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మే 23న హైదరాబాద్‌లో 'డెస్టినేషన్ తెలంగాణ: స్ట్రాటజీస్ ఫర్ ది నెక్ట్స్ ఫ్రంటియర్ ఆఫ్ టూరిజం' అనే ఇతివృత్తంతో 'పర్యాటక సదస్సు - 2026' నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సదస్సులో పర్యాటక రంగ భాగస్వాములు, హాస్పిటాలిటీ నిపుణులు, విధాన నిర్ణేతలు పాల్గొని తెలంగాణను దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్తు వ్యూహాలపై చర్చించనున్నారని వివరించారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' స్ఫూర్తితో నిర్వహించే ఈ వారోత్సవాలు తెలంగాణ పర్యాటక రంగానికి సరికొత్త కళను తీసుకువస్తాయని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికలు కాగానే ధరలు పెంచారు

**మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం.. మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ**

**హైదరాబాద్,మే15 :** ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# చిరుజల్లులతో నగరవాసులకు ఉపశమనం

**హైదరాబాద్,మే15 :** గత కొద్దిరోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలకు శుక్రవారం సాయంత్రం కురిసిన చిరుజల్లులు కొంత ఉపశమనం కలిగించాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు వర్షంతో చల్లని వాతావరణం ఏర్పడింది. సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో అంబర్‌పేట పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రోజంతా ఉన్న వేడి తీవ్రత తగ్గి వాతావరణం చల్లబడింది. ఎండలతో అలసిపోయిన ప్రజలు ఈ వర్షంతో ఊపిరిపీల్చుకున్నారు. అయితే సాయంత్రం సమయంలో కురిసిన వర్షం కారణంగా రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రధాన రహదారులపై స్వల్పంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇళ్లకు బయలుదేరిన ఆఫీసు సిబ్బంది ట్రాఫిక్ సమస్యలతో అవస్థలు పడ్డారు. పిల్లలు, యువత వర్షాన్ని ఆస్వాదిస్తుండగా, వ్యాపారులు మాత్రం ఆకస్మిక వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఉష్ణోగ్రతలు కొంత మేర తగ్గే అవకాశముందని అధికారులు చెప్పారు.

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

## జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు

## వివరాలు వెల్లడించిన ఎన్‌టీఏ

**న్యూఢిల్లీ:** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్రం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

# గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

## లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు

## టెన్త్, ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా

## గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సీబీఐ

**న్యూఢిల్లీ:** నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320- 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89? మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341-361 మధ్యే మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515–550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

# బాబాయే కీచకుడయ్యాడు

## ఇంటికి వచ్చిన బాలికపై పలుమార్లు అత్యాచారం

## కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు

**తిరుపతి:** కాపాడాల్సిన బాబాయే కీచకుడయ్యాడు. కన్న బిడ్డలా చూసుకోవాల్సిన బాలికపై కామంతో కన్నేశాడు. పర్సనల్ ఫోటోలను అడ్డుపెట్టుకుని.. సోషల్ మీడియాలో షేర్ చేస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేసి దారుణానికి ఒడిగట్టాడు. తిరుపతిలో జరిగిన ఈ ఘోరం బాధితురాలి తల్లి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. నిందితుడు రామమూర్తిపై అత్యాచారంతో పాటు ఫోక్సో చట్టం కింద పోలీసులు వేట మొదలు పెట్టారు. సెలవులకని తన ఇంటికి వచ్చిన కూతురు వరుస అయ్యే బాలికపై కన్నేసి కామాంధుడిలా ప్రవర్తించాడు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఇంటర్ చదువుతోంది. ఏప్రిల్ నెలలో వేసవి సెలవుల కోసం తిరుపతిలోని తన చిన్నమ్మ ఇంటికి వెళ్లింది. అక్కడ పిన్ని భర్త రామమూర్తి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఆమె ఫోన్లో ఉన్న కొన్ని వ్యక్తిగత ఫోటోలను చూసిన నిందితుడు.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. ఈ ఫోటోలను అడ్డుపెట్టుకుని భయపెడుతూ బాధితురాలిపై రామమూర్తి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్ళిపోయినా ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేయడం మానలేదు. పరీక్షలు రాసేందుకు హైదరాబాద్ వచ్చిన బాలిక మానసికంగా కృంగిపోవడాన్ని గమనించిన తల్లి.. నిలదీయగా అసలు విషయం బయటపడింది. బాబాయే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిసి తల్లి షాక్ తిన్నది. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు ఘటనా స్థలం తిరుపతి కావడంతో 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేశారు. అనంతరం కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. తిరుపతి పోలీసులు నిందితుడు రామమూర్తిపై కఠిన సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా.. పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

# కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

**న్యూఢిల్లీ:** ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

## లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

## ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం




**న్యూఢిల్లీ :** ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం

గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

## ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

# తమిళనాడులో విదేశీయుల ఓటు

## ఇమ్మిగ్రేషన్ అధికారుల దర్యాప్తుతో బయటపడ్డ వ్యవహారం

## పదిమందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**చెన్నై:** తమిళనాడు ఎన్నికల్లో విదేశీయులు ఓటేసిన వైనం బయటపడింది. ఎన్నికల అధికారుల కళ్లు గప్పి ఓట్లేయడం సంచలనంగా మారింది. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత.. విదేశీయులు ఓటింగ్ పాల్గొన్నట్లు వచ్చిన సమచారంతో దర్యాప్తు జరిపిన ఇమ్మిగ్రేషన్ అధికారులు.. పది మందిని అరెస్టు చేశారు. గత ఎన్నికల్లో ఓట్లేసిన వారిని చెన్నై, మధురై విమానాశ్రయాలలో అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎక్కువగా శ్రీలంకకు చెందినవారే ఉన్నారు. విదేశీ వీసా ఉండి కూడా తమిళనాడులో ఎలా ఓట్లు వేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. అరెస్టైన 10 మందిలో.. రంజిని (59), సర్ఫుదీన్ (68), నీలాంతి (44), జయంతన్ (40), చార్లీ బాలచంద్రన్ (48), చక్రవర్తి లోగప్రియ (50), సునీత చక్రవర్తి (48) మొదలైన వారు శ్రీలంక పౌరులు. వీరితో పాటు బ్రిటన్‌కు చెందిన అయ్యదురై (53), ఇండోనేషియాకు చెందిన టిటిన్ మరియాట్టి (47), కెనడాకు చెందిన జిత్తేంద్రనాథ్ (38) అరెస్టైన వారి లిస్టులో ఉన్నారు. చెన్నై, మధురై ఎయిర్ పోర్టులలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇండియా నుంచి విదేశాలకు వెళ్తున్న క్రమంలో.. వారి చూపుడు వేలుకు ఇంకు గుర్తు ఉండటం గమనించారు. విదేశాల వీసా కలిగి ఉండి.. ఇంకు మార్కు గుర్తులు ఉండటమేంటనే అనుమానంతో విచారించారు. దీంతో వాళ్లు మొన్నటి ఎన్నికల్లో ఓటేసినట్లు ఒప్పుకున్నారు. శ్రీలంక వీసాతో వచ్చిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డులు ఉండటం గమనార్హం. విదేశీయులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం చట్టవిరుద్ధంగా నేరమని.. జారీ చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే మొటి అరెస్టు మంగళవారం (మే 12) చేసినట్లు పోలీసులు తెలిపారు. విదేశీయులు ఓటు వేశారనే అంశం ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కారణంగా లక్షల ఓట్లు తొలగించారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ విదేశీ ఓటర్లు ఎలా ఓట్లు వేశారని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం తమిళనాడులో 74 లక్షల పేరర్లను తొలగించారు. దాదాపు 28 క్షల కొత్త ఓటర్లను యాడ్ చేశారు. ఒకవైపు సర్ ప్రక్రియ పూర్తయ్యాక కూడా విదేశీయులు ఎలా ఓట్లేశారని ప్రశ్నిస్తున్నారు. ఓటర్ లిస్టులో పేర్లు ఉంటే.. ఎన్నికల అధికారులు తొలగించలేదా అని ప్రశ్నిస్తున్నారు. అంటే సర్ పక్రియ సరిగ్గా జరగటం లేదా అనే ప్రశ్నలు లేవనెత్తున్నారు.

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

## ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు రద్దు చేసిన సుప్రీం

## మరోమారు పూర్తి విచారణ జరపాలని ఆదేశం

**న్యూఢిల్లీ :** ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. పోక్సో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యేను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణించవచ్చా, లేదా అనే అంశాన్ని కూడా పునఃపరిశీలించాలని సీజేఐ హైకోర్టుకు సూచించారు. 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డారని కుల్దీప్ సింగ్ సెంగర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. సెంగర్‌ను దోషిగా తేలుస్తూ జీవితఖైదు విధించింది. ఆ తర్వాత సుప్రీం ఆదేశాలతో ఈ కేసు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై గతేడాది చివర్లో విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు సెంగర్ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పును బాధితురాలి తరఫు న్యాయవాదులు, సీబీఐ అధికారులు సుప్రీంలో సవాల్ చేశారు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. సెంగర్ విడుదలపై స్టే విధించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

# ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

## నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన

## ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

**న్యూఢిల్లీ:** నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

# ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

## వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది.

# చెన్నైకి లక్నో ఝలక్

## మార్ష్ మెరుపులతో జెయింట్స్‌కు ఘన విజయం

## కార్తీక్ పోరాటం వృథా




లక్నో: హ్యాట్రిక్ విజయాలతో అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్‌కు లక్నో సూపర్‌జెయింట్స్ షాకిచ్చింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి వైదొలిగిన ఆ జట్టు.. శుక్రవారం లక్నోలో పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో సీఎస్‌కేను 7 వికెట్ల తేడాతో ఓడించడమే గాక పోతూపోతూ చెన్నై ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసింది. మిచెల్ మార్ష్ (38 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్స్‌లతో 90) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి నిర్దేశించిన 188 పరుగుల ఛేదనను ఆ జట్టు 16.4 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి ఊదేసింది. మొదట కార్తీక్ శర్మ (42 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 71) మెరుపులకు తోడు ఆఖర్లో శివమ్ దూబె (16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) రాణించడంతో చెన్నై 187/5 స్కోరు చేసింది. ఆకాశ్ సింగ్ (3/26) చెన్నైని కట్టడిచేశాడు.

### మార్ష్ మోత

లక్ష్యం మరీ సులువైనదేమీ కాకపోయినా మార్ష్ దంచుడుతో లక్నోకు ఛేదన నల్లేరుపై నడకే అయింది. దొరికిన బంతిని దొరికినట్టుగా బాదిన ఈ ఆసీస్ హార్డ్ హిట్టర్.. ఇంగ్లిస్ (36) అండగా చెన్నై బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. ఫస్ట్ ఓవర్లో రెండు బౌండరీలతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టిన అతడి జోరు.. ఇన్నింగ్స్ ఆసాంతం ఎక్కడా తగ్గలేదు. అన్షుల్ వేసిన ఐదో ఓవర్లో అయితే విధ్వంసాన్ని తారాస్థాయికి చేర్చుతూ వరుసగా నాలుగు సిక్స్‌లు, ఓ బౌండరీతో 28 రన్స్ పిండుకున్నాడు. ఆ తర్వాత బాధితుడు స్పెన్సర్ జాన్సన్. ఆరో ఓవర్లో రెండు బౌండరీలు, సిక్స్‌తో అతడిని శిక్షించడంతో పవర్ ప్లేలోనే జెయింట్స్ వికెట్లేమీ నష్టపోకుండా 86 పరుగులు చేసింది. 21 బంతుల్లోనే ఫిఫ్టీ మార్కును అందుకున్న మార్ష్.. అదే దూకుడును కొనసాగించడంతో ఇన్నింగ్స్ అర్ధ భాగానికే లక్నో 124/0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. కానీ ముకేశ్ 12వ ఓవర్లో ఇంగ్లిస్‌తో పాటు మార్ష్‌నూ ఔట్ చేయడంతో చెన్నై ఊపిరి పీల్చుకుంది. బౌండరీతో 90లలోకి వచ్చిన మార్ష్.. దురదృష్టవశాత్తూ రనౌట్‌గా వెనుదిరిగి సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్ల నిష్క్రమణ అనంతరం లక్నో స్కోరు వేగం తగ్గినా నికోలస్ పూరన్ (26 నాటౌట్) అన్షుల్ 17వ ఓవర్లో నాలుగు సిక్సర్లతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### కార్తీక్ మెరిసినా..

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఆకాశ్ వరుస ఓవర్లలో విజృంభించి సీఎస్‌కే టాపార్డర్‌ను దెబ్బతీయడంతో పవర్‌ప్లేలోనే ఆ జట్టు తడబాటుకు గురైంది. తొలి ఓవర్లోనే మూడు బౌండరీలు కొట్టి ఊపుమీద కనిపించిన శాంసన్ (20)తో పాటు కెప్టెన్ రుతురాజ్ (13) ఆకాశ్ ఉచ్చులో చిక్కుకోవడంతో ఆరు ఓవర్లకు సీఎస్‌కే స్కోరు 37/2 మాత్రమే. గత మ్యాచ్‌లో మెరుపు ఆటతో రెచ్చిపోయిన ఉర్విల్ (7) కూడా ఆకాశ్ 8వ ఓవర్లో మార్ష్ చేతికి చిక్కడంతో చెన్నై మూడో వికెట్ కోల్పోయింది. ఈ దశలో బ్రెవిస్ (25)తో కలిసి కార్తీక్ జట్టును ఆదుకున్నాడు. ఆరంభంలో పరిస్థితులకు తగ్గట్టుగా ఆచితూచి ఆడిన ఈ కుర్రాడు.. కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించడంతో సీఎస్‌కే స్కోరువేగం పెరిగింది. 10 ఓవర్లు ముగిసేసరికి 71/3తో ఉన్న ఆ జట్టు.. ఆ తర్వాత 6 ఓవర్లలో 71 రన్స్ రాబట్టింది. ప్రిన్స్ 13వ ఓవర్లో రెండు సిక్స్‌లతో జోరుపెంచిన కార్తీక్.. షమీ విసిరిన 15వ ఓవర్లో కవర్స్ మీదుగా సిక్స్ కొట్టి ఈ సీజన్‌లో రెండో అర్ధశతకాన్ని నమోదుచేశాడు. కానీ అదే ఓవర్లో షమీ.. బ్రెవిస్‌ను ఔట్ చేయడంతో 70 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. షాబాజ్ వేసిన 16వ ఓవర్లో 6, 4, 4 బాదిన కార్తీక్.. ఆఖరి బంతికి మార్క్‌మ్‌క్రు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో లక్నో పేసర్లు కట్టడిచేయడంతో చెన్నై 160 పరుగుల మార్కునైనా దాటుతుందా? అనిపించింది. కానీ ప్రిన్స్ ఆఖరి ఓవర్లో దూబె.. 6, 4, 4, 6తో రెచ్చిపోయి తన జట్టుకు అదిరిపోయే ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

### సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లకు 187/5 (కార్తీక్ 71, దూబె 32లి, ఆకాశ్ 3/26, షమీ 1/41);

లక్నో: 16.4 ఓవర్లకు 188/3 (మార్ష్ 90, ఇంగ్లిస్ 36, ముకేశ్ 1/24, జాన్సన్ 1/39)



## దేవదత్ పడిక్కల్, షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం

ఆర్సీబీ జట్టుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఆటపరంగానే కాకుండా ఆర్సీబీ ప్లేయర్ల వ్యక్తిగత విషయాలపై కూడా నెటిజన్లు ఎప్పుడూ ఆసక్తి చూపిస్తుంటారు. తాజాగా ఆర్సీబీ స్టార్ ప్లేయర్ దేవదత్ పడిక్కల్, పంజాబీ చిత్ర పరిశ్రమలో పాపులర్ అయిన షెహనాజ్ గిల్ మధ్య ప్రేమాయణం నడుస్తోందంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. గత కొంతకాలంగా షెహనాజ్ గిల్ తరచుగా ఆర్సీబీ మ్యాచ్‌లకు హాజరవుతూ స్టేడియంలో కనిపిస్తున్నారు. సాధారణంగా సినీ ప్రముఖులు మ్యాచ్ లకు రావడం సహజమే అయినా షెహనాజ్ గిల్ ప్రత్యేకంగా దేవదత్ పడిక్కల్‌ను ఉత్సాహపరుస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. అంతేకాకుండా షెహనాజ్ గిల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు దేవదత్ పడిక్కల్ బ్యాటింగ్ స్టైల్ అంటే చాలా ఇష్టమని.. అతను ఆడుతుంటే చూడముచ్చటగా ఉంటుందని మనసులో మాట బయటపెట్టింది. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ప్రచారం మొదలైంది. తాజాగా షెహనాజ్ గిల్ తన ఇన్‌స్టా ఖాతాలో చేసిన ఓ పోస్ట్ ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. "నా మనసు ఆర్సీబీలో ఉంది, నా జీవితం పంజాబ్‌లో ఉంది. పంజాబీలు తమ మనసుకు నచ్చిన చోట ప్రాణాలను సైతం ఇవ్వగలరు" అని ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ఆమె 'ఆర్సీబీ' అని స్పష్టంగా ప్రస్తావించడం, అందులోనూ తన మనసు అక్కడే ఉందని చెప్పడంతో నెటిజన్లు ఓ అంచనాకు వచ్చేశారు. దేవదత్ పడిక్కల్‌ను ఉద్దేశించే ఆమె ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ డేటింగ్ వార్తలు గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్నప్పటికీ.. అటు దేవదత్ పడిక్కల్ కానీ, ఇటు షెహనాజ్ గిల్ కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మౌనం అర్ధాంగీకారం అని కొందరు అంటుంటే, కేవలం స్నేహం వల్లే షెహనాజ్ అలా రాసి ఉంటుందని మరికొందరు వాదిస్తున్నారు. ఏది ఏమైనా, వీరిద్దరి మధ్య ఏదో నడుస్తోందన్న వార్త మాత్రం ప్రస్తుతం క్రికెట్, సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.




## ధరల పెంపుపై ఆగ్రహం

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న మే 22న సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను తాజాగా విడుదల చేసింది సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ. అయితే ఈ సన్‌రైజర్స్, బెంగళూరు మ్యాచ్ టికెట్ల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతోంది. విరాట్ కోహ్లీ, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ల పోరును చూడాలని ఆశపడ్డ అభిమానులకు ఇప్పుడు పెద్ద షాకే తగిలింది. మే 22న జరగనున్న ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం నేడు అనగా గురువారం సాయంత్రం 5 గంటలకు టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. బుకింగ్ ప్రారంభమైన నిమిషాల్లోనే సుమారు 6 లక్షల మంది ఆన్‌లైన్ క్యూలో చేరడం విశేషం. భారీ ట్రాఫిక్ కారణంగా సర్వర్లు మొరాయించడంతో గంటల తరబడి వేచి చూసినా చాలా మందికి టికెట్లు దక్కలేదు. కొద్దిసేపటికే 'సోల్డ్ ఔట్' బోర్డు కనిపించడంతో ఫ్యాన్స్ అవాక్కయ్యారు. ఈ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ ( ఫ్రాంచైజీ టికెట్ల ధరలను భారీగా పెంచేసింది. దీనిపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మ్యాచ్‌ల్లో రూ.750 గా ఉన్న కనీస టికెట్ ధరను ఈసారి రూ.1,950కి పెంచారు. సామాన్య అభిమానులకు భారంగా మారేలా ఇతర గ్యాలరీల ధరలను కూడా భారీగా పెంచడంపై సోషల్ మీడియాలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. టికెట్ల కేటాయింపులో పారదర్శకత లేదని, అంతర్గతంగా భారీగా అక్రమాలు జరుగుతున్నాయని క్రీడా ప్రేమికులు మండిపడుతున్నారు. అధికారిక వెబ్‌సైట్‌లో నిమిషాల్లోనే మాయమైన టికెట్లు, బయట బ్లాక్ మార్కెట్‌లో విపరీతమైన ధరలకు లభిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావాలనే టికెట్లను హోల్డ్‌లో పెట్టి, కృత్రిమ డిమాండ్ సృష్టిస్తున్నారని అభిమానులు విమర్శిస్తున్నారు.

## తనను తానే ట్రోల్ చేసుకున్న రోహిత్ శర్మ




రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై గెలిచిన తర్వాత ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇది టీమ్‌మేట్స్‌కు నవ్వు తెప్పించింది. ఇందులో మరీ ముఖ్యంగా రోహిత్ తనను తాను స్వయంగా ట్రోల్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియోను ముంబయి ఇండియన్స్ ఎక్స్‌లో షేర్ చేసింది. మ్యాచ్ అనంతరం జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రోహిత్ మాట్లాడాడు. తనదైన శైలిలో రోహిత్ ఫన్నీ సెటైర్లు పేల్చడం అందరికీ నవ్వు తెప్పించింది. ఈ క్రమంలోనే తన బ్యాటింగ్‌పై తానే ట్రోల్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అందరూ తమవంతు కృషి చేశారని, ఈ విజయం సంపూర్ణ జట్టు కృషి అని అన్నాడు. అయితే తాను ఈ మ్యాచ్‌లో తాను టెస్టు ఇన్నింగ్స్ ఆడుతూ ఎంజాయ్ చేస్తుంటే, మిగిలిన వాళ్లు తమవంతు సహకారం అందించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని అన్నాడు.'ఇది అద్భుతమైన విజయం! బ్యాటింగ్‌లో ఇది పూర్తిగా ఒక టీమ్?గేమ్. నేను మాత్రం నా టెస్టు క్రికెట్‌ను ఆస్వాదిస్తుండగా, జట్టులోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది' అని రోహిత్ అన్నాడు. అయితే రోహిత్ ఈ మ్యాచ్‌లో 26 బంతులు ఆడి కేవలం 25 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ 96 మాత్రమే. దీంతో ఇలాంటి స్లో ఇన్నింగ్స్ ఆడినందుకు రోహిత్ తనపై తానే సెటైర్ పేల్చుకున్నాడన్నమాట! ఇది చూసిన నెటిజన్లు 'హిట్?మ్యాన్ తనను తానే ట్రోల్ చేసుకుంటున్నాడు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 201 పరుగులు లక్ష్యాన్ని ముంబయి 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తిలక్ వర్మ (75 పరుగులు, 33 బంతుల్లో), రికెల్టన్ (48 పరుగులు, 23 బంతుల్లో), విల్ జాక్స్ (25 పరుగులు, 10 బంతుల్లో) రఫ్ఫాడించగా, రోహిత్ శర్మ (25 పరుగులు, 26 బంతుల్లో), రూథర్‌ఫోర్డ్ (20 పరుగులు, 21 బంతుల్లో) రాణించి జట్టు విజయంలో తలో చేయి వేశారు. బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ 4, దీపక్ చాహర్, కార్బిన్ బోష్, రాజ్ బవ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# విభేదాలు ఉంటే పరిష్కరించుకోవాలి

## టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్






ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పరిస్థితి నిరాశజనకంగా ఉంది. ఆట కంటే కూడా జట్టు లోపల జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా కెప్టెన్ హార్దిక్ పాండ్య చుట్టూ ఏదో ఒక వివాదం తిరుగుతూనే ఉంది. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఆడకపోవడంపై రకరకాల చర్చలు మొదలయ్యాయి. అధికారికంగా వెన్నునొప్పి అని చెబుతున్నా, తెర వెనుక కథ వేరే ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముంబయి మేనేజ్‌మెంట్ హార్దిక్ విషయంలో ఒక కఠినమైన నిర్ణయం తీసుకోవాలి అని సెహ్వాగ్ సూచించారు. ముంబయి ఇండియన్స్ డ్రెస్సింగ్ రూమ్‌లో హార్దిక్ పాండ్యకు, మిగిలిన ఆటగాళ్లకు మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీనిపై సెహ్వాగ్ స్పందిస్తూ ఒకవేళ ఈ రూమర్స్ నిజమైతే ముంబయి ఇండియన్స్ వెంటనే హార్దిక్‌ను జట్టు నుంచి రిలీజ్ చేయాలి అని అభిప్రాయపడ్డారు. జట్టులో క్రమశిక్షణ, సమన్వయం లేనప్పుడు ఎంతటి స్టార్ ప్లేయర్ ఉన్నా ప్రయోజనం ఉండదు అని సెహ్వాగ్ పేర్కొన్నారు. అయితే ఈ వార్తలు నిజమో కాదో తనకు తెలియదని, ఒకవేళ నిజం అని తేలితే మాత్రం కఠినంగా ఉండాలి అని ముంబయికి సూచించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా ఆడలేదు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టు పగ్గాలు చేపట్టారు. బుమ్రా కెప్టెన్సీలో ముంబయి అద్భుత విజయాన్ని అందుకుని ఈ సీజన్‌లో నాలుగో గెలుపును నమోదు చేసింది. హార్దిక్ లేకపోయినా జట్టు గెలవడంతో, ఆయన అవసరం టీమ్‌కు ఉందా లేదా అన్న చర్చ మొదలైంది. అయితే సెహ్వాగ్ మాత్రం క్రికెట్ పరంగా చూస్తే హార్దిక్ చాలా విలువైన ప్లేయర్ అని, కేవలం ఆటను బట్టి చూస్తే ఆయనను కచ్చితంగా రిటైన్ చేసుకోవాలి అని అన్నారు. సెహ్వాగ్ తన వివరణలో హార్దిక్ పాండ్య మార్కెట్ వాల్యూ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో రిషబ్ పంత్ 27 కోట్లతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్నారు. హార్దిక్‌కు ఇప్పుడు వస్తున్న 16 కోట్లు చాలా తక్కువ అని, నిజానికి అతను కూడా 27 కోట్ల విలువైన ఆటగాడే అని సెహ్వాగ్ ప్రశంసించారు. హార్దిక్ గతంలో ముంబయిలో సాధారణ ప్లేయర్‌గా ఉన్నప్పుడు కూడా అద్భుతంగా రాణించారు అని, ఆయన ఆల్‌రౌండ్ ప్రతిభ జట్టుకు ఎప్పుడూ అవసరమే అని సెహ్వాగ్ గుర్తు చేశారు. డ్రెస్సింగ్ రూమ్‌లో తేడాలు ఉన్నాయనే వార్తలను సెహ్వాగ్ కొట్టిపారేయలేదు. ఒకవేళ చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే వాటిని కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి అని ముంబయికి సలహా ఇచ్చారు. "క్రికెట్ అనేది టీమ్ గేమ్ అక్కడ విభేదాలకు తావు ఉండకూడదు. హార్దిక్ పాండ్య వంటి క్వాలిటీ ప్లేయర్ ముంబయిలో ఉండటం జట్టుకు ఎంతో బలం. వ్యక్తిగత ఇగోలను పక్కన పెట్టి జట్టు కోసం ఆడాలి" అని సెహ్వాగ్ సూచించారు. సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి హార్దిక్ సేవలను వాడుకోవడమే తెలివైన పని అని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబ్‌తో మ్యాచ్‌కు హార్దిక్ దూరం అవ్వడంపై మేనేజ్‌మెంట్ చెబుతున్న కారణాలను చాలామంది నమ్మడం లేదు. కేవలం వెన్నునొప్పి వల్లనే అతను ఆడలేదా లేక కావాలనే పక్కన పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హార్దిక్ కనిపించకపోవడం బుమ్రా కెప్టెన్‌గా రాణించడం, జట్టు గెలవడం ఈ అనుమానాలను మరింత బలపరుస్తున్నాయి. ముంబయికి ఇంకా రెండు మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచులలో హార్దిక్ తిరిగి జట్టులోకి వస్తారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన ఆడకపోతే ఇక ముంబయిలో హార్దిక్ కెరీర్ ముగిసినట్లే అనే కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి. సెహ్వాగ్ లాంటి సీనియర్ క్రికెటర్ హార్దిక్‌ను రిలీజ్ చేయాలి అని అనడం ముంబయి ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న నేపథ్యంలో ముంబయి ఎవరిని రిటైన్ చేసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్స్ ఉన్న జట్టులో హార్దిక్ నాయకత్వంపై వ్యతిరేకత ఉందని వార్తలు వస్తున్నాయి. మరి మేనేజ్‌మెంట్ సెహ్వాగ్ అన్నట్లుగా హార్దిక్‌ను వదిలేస్తుందా లేక విభేదాలను సెట్ చేసి మళ్ళీ ఆయనకే పగ్గాలు ఇస్తుందా అన్నది వేచి చూడాలి.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



## వేసవి తాపానికి అదిరిపోయే సొల్యూషన్

వేసవి భానుడు భగభగమంటున్న వేళ, తన స్టైలిష్ లుక్స్‌తో కూల్ మెసేజ్ ఇస్తోంది టాలీవుడ్ బ్యూటీ రాశీ ఖన్నా. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. వేసవి తాపానికి పాస్టెల్ రంగులే కరెక్ట్ అంటూ ఆమె చేసిన ఫోటోషూట్ అభిమానులను కట్టిపడేస్తోంది. అటు గ్లామర్, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ ఫ్యాషన్ విశేషాలు మీకోసం..

రాశీ ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఈ ఫోటోలు చూస్తుంటే వేసవిలో కూడా కొత్త ఉత్సాహం వస్తోంది. "ఈ సమ్మర్ హీట్‌కు పాస్టెల్ రంగులే మేలు" అంటూ ఆమె యెల్లో కలర్ దుస్తుల్లో మెరిసిపోయింది. లేత పసుపు రంగు వన్-షోల్డర్ కో-ఆర్డ్ సెట్‌లో రాశీ చాలా గ్లామరస్‌గా కనిపిస్తోంది. ఇక ఈ డ్రెస్ డిజైన్ ఆమె అందాన్ని మరింత ఎలివేట్ చేస్తోంది.

ఈ ఫోటోషూట్ కోసం రాశీ ధరించిన డ్రెస్ 'డిమ్ బై గాబ్రియెల్లా' అనే ప్రముఖ లగ్జరీ బ్రాండ్‌కు చెందింది. దీనిని సుకృతి గ్రోవర్ స్టైలింగ్ చేశారు. ఇక ఈ డ్రెస్ బాడీ సూట్ టాప్ మరియు లూజ్ ప్యాంట్ మోడల్‌లో ఉండి చాలా కంఫర్టబుల్‌గా కనిపిస్తోంది. ఇక దీనికి జతగా ఆమె వేసుకున్న గోల్డెన్



## టాలీవుడ్‌లో పర్సంటేజీ వివాదం.. స్పందించిన దిల్ రాజు

ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య కొనసాగుతున్న పర్సంటేజీ విధానం వివాదంపై ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు స్పందించారు. ఈ సమస్యపై చర్చించి పరిష్కరించుకున్నామని తెలిపారు. ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశం జరిగిందని, పర్సంటేజీ విధానంపై చర్చించామని అన్నారు. ఎగ్జిబిటర్లు కోరుతున్న పర్సంటేజీ విధానానికి నిర్మాతలు అభ్యంతరం చెప్పడం లేదని తెలిపారు. పర్సంటేజీ విధానానికి సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని దిల్ రాజు అన్నారు. ఏ, బీ, సీ ఇలా ఆయా సెంటర్లలో థియేటర్‌ను బట్టి పర్సంటేజీని కమిటీ నిర్ణయిస్తుందని వెల్లడించారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' చిత్రం జూన్ 4న ఆరోగ్యకరమైన వాతావరణంలోనే విడుదలవుతుందని పేర్కొన్నారు. ఆ విషయంలో ఎలాంటి సందేహం అక్కరలేదని అన్నారు. మల్టీప్లెక్స్‌లో ఉన్నట్లే సింగిల్ స్క్రీన్‌లలో కూడా పర్సంటేజీ విధానం కావాలని, దీనికి అంగీకరించిన సినిమాలనే ప్రదర్శిస్తామని తెలంగాణ ఎగ్జిబిటర్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పర్సంటేజీ విధానంతో తమకు నష్టం కలుగుతుందని నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమాను లక్ష్యంగా చేసుకుని ఈ డిమాండ్ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఈ క్రమంలో 'పెద్ది' సినిమా ఆరోగ్యకర వాతావరణంలో విడుదలవుతుందని దిల్ రాజు హామీ ఇచ్చారు.



## ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్పు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. సంగీతాన్ని సాయి అభ్యంకర్ అందించారు.



## మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.




## పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ంర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్ధంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷-లకైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.



# కరీంనగర్‌కు మహర్దశ

## యూసీఎఫ్ కింద మూడు ప్రాజెక్టులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం

## రూ.895 కోట్ల అభివృద్ధి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

కరీంనగర్, మే 16: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకం కింద కరీంనగర్‌కు సంబంధించిన మూడు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. మొత్తం రూ.895 కోట్ల విలువైన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. పట్టణ రవాణా మెరుగుదల కోసం మోడల్ రోడ్లు, జంక్షన్లు, స్కైవాక్‌లు, నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణానికి రూ.700 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. అలాగే వర్షపు నీటి కాలువల నిర్మాణం, వరద నివారణ చర్యల కోసం రూ.130 కోట్లు, సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ కోసం రూ.65 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

ఈ ప్రతిపాదనలను కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అపెక్స్ కమిటీ ఇటీవల ఢిల్లీలో సమీక్షించి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. కమిటీ సూచనల మేరకు కేంద్ర అధికారుల బృందం శనివారం కరీంనగర్‌కు రానుంది. స్థానిక అధికారులతో సమావేశమై ప్రాజెక్టులపై చర్చించనుంది.

### ఫలించిన బండి సంజయ్ కృషి

యూసీఎఫ్ పథకంలో కరీంనగర్‌ను చేర్చడంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించినట్లు బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగిస్తే భారీగా నిధులు తీసుకువస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి కరీంనగర్ అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బీజేపీ ఆధ్వర్యంలోని ఏకైక మున్సిపల్ కార్పొరేషన్‌గా కరీంనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరుతూ యూసీఎఫ్ పథకంలో చేర్చాలని అభ్యర్థించారు. కేంద్రం సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు పంపాలని కోరింది. అనంతరం రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు, కరీంనగర్ కార్పొరేషన్ అధికారులు కలిసి ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపించారు. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.10 కోట్లు, స్మార్ట్ సిటీ పథకం కింద రూ.70 కోట్లు కరీంనగర్‌కు మంజూరైన నేపథ్యంలో తాజా యూసీఎఫ్ ప్రతిపాదనలు నగర అభివృద్ధికి మరింత ఊతమివ్వనున్నాయి.

# మార్కెట్ కమిటీ పదవులను రద్దు చేయాలి

### పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి వినతి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : హైదరాబాదు గాంధీభవన్ లో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను, ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు డా .కవ్వంపెల్లి సత్యనారాయణ ను కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ పదవులను రద్దు చెయ్యాలని వినతి పత్రం ను మానకొండూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాగోని లక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు. కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పదవి తొలగించాలని, కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ లో సముచిత న్యాయం జరిగేలా అధిష్టానం ఆలోచన చేయాలని కోరారు . పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎస్ ఎల్ గౌడ్ కి పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, కార్పొరేషన్ నాయకులు గంగుల దిలీప్, తిమ్మాపూర్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డి గాని రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్ గౌడ్, లక్ష్మీ చెన్నకేశవ స్వామి అధ్యక్షులు బుర్ర కనకయ్య, రావుల శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, గుంటి మధుకర్ బూడిద సంపత్, బూడిద మహేందర్, బూడిద శ్రీనివాస్, బుర్ర వెంకటేష్ గౌడ్. కరీంనగర్, కొత్తపెల్లి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రానివి ప్రజా వ్యతిరేక విధానాలు

### బీఆర్ఎస్ నేత అయిలేని మల్లికార్జున రెడ్డి

### పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్




హుస్నాబాద్,జనత న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే ధరల భారంతో ఇబ్బంది పడుతున్న ప్రజలపై ఒకేసారి మూడు రూపాయలకు పైగా భారం మోపడం దారుణమని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం నిత్యావసర వస్తువులపై పడి వాటి ధరలు కూడా పెరుగుతాయని, దీనివల్ల సామాన్యుల జీవనం దుర్భరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ కోతల సీజన్ నడుస్తున్న తరుణంలో డీజిల్ ధరలు పెంచడం వల్ల రైతులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియా దేశాల్లో యుద్ధాల సాకుతో ధరలు పెంచుతారనే ప్రచారాన్ని కేంద్రం నిజం చేసిందని, ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే బీజేపీ ఇందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగానే కేవలం మూడు రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ప్రజలను వంచించడమేనని అయిలేని మల్లికార్జున రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా తగిన తీర్పు చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సూరం పర్శరాములు, యాస శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ‘మూడో కన్ను’ కీలకం

### హుస్నాబాద్ ఏసీపీ సదానందం

హుస్నాబాద్,జనత న్యూస్: గ్రామాల్లో భద్రతను పటిష్టం చేయడంలోనూ, నేరాల నియంత్రణలోనూ సీసీ కెమెరాలు ‘మూడో కన్ను’లా పనిచేస్తాయని హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. సర్పంచ్ బంక లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో భద్రత నిమిత్తం సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని, నేర పరిశోధనలో సీసీ ఫుటేజీలు అత్యంత కీలకమైన ఆధారాలని ఆయన గుర్తుచేశారు. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని ఏసీపీ సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనల విషయంలో అజాగ్రత్త వద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావద్దని హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని నాలుగు ప్రధాన కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేశామని, నేటి నుంచి తోటపల్లి నిఘా నీడలోకి వచ్చిందని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన యాదవ సంఘం, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై పి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బంక చందు, గ్రామ కార్యదర్శి మహేందర్, వార్డు సభ్యులు మానుక కుమార్, శాతవేణి అనూష, బొంగుని రేణుక, గూళ్ల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.




# కుట్టు మిషన్ శిక్షణతో ఉపాధి మార్గం

### బేగంపేట సర్పంచ్ ఏల విజయ శ్రీనివాస్.



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని బేగంపేట గ్రామంలో గ్రామ “స్వరాజ్యం స్వచ్ఛంద సంస్థ” ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఏల విజయ శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు ఈ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు గ్రామంలోనే ఉపాధి పొందడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి, వార్డు సభ్యురాలు బోనగిరి మంజుల, గ్రామ ఐక్య సంఘాల మహిళలు, వివో ఏలు , కుట్టు మిషన్ శిక్షణ సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య రైతులకు వడ్ల కొనుగోలులో ప్రాధాన్యత లోపం

### సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు.



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో సామాన్య రైతులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని, లీడర్ల పైరవి తోనే కాంట జరుగుతుందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు శుక్రవారం పత్రిక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య రైతులు కొనుగోలు కేంద్రంలో ముందుగా ధాన్యాన్ని పోసినప్పటికీ, నిర్వాహకులు సీరియల్ నెంబర్ టోకెన్ ఇచ్చి మరి , పలుకుబడి కలిగిన లీడర్ల పైరవీ తో వెనకాల వచ్చిన రైతుల ధాన్యాన్ని ముందు కాంటాలు పెట్టి , సామాన్య రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని , ఇలాంటి వివక్ష చూపిస్తే రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని కొనుగోలు సిబ్బందిని హెచ్చరించారు.

# నేర నియంత్రణకు నిఘా నేత్రాలు అవసరం



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పులి రమేష్ ఆధ్వర్యంలో సి సి కెమెరాల దాత సింగిరెడ్డి విజయేందర్ రెడ్డి ల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేర నియంత్రణకు ప్రతి గ్రామంలో నిఘా నేత్రాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ఎర్రల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లిని కలిసిన నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



హైదరాబాద్, మే 16: నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి తమ నియామకాలపై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన అధ్యక్షులను శాలువాలతో సన్మానించి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, ఎం. ఓదెలు గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, వి. శ్రీనివాస్ గౌడ్, కోండ్ర సురేష్, బైర సంతోష్, శానగొండ శ్రావణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పోలీస్ క్రీడల్లో ఏసీపీ మాధవి సత్తా

### నాలుగు పతకాలతో కరీంనగర్ పోలీసులకు జాతీయ స్థాయిలో గుర్తింపు



కరీంనగర్, మే 15: ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహించిన అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రతిభ కనబరిచారు. టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో మొత్తం నాలుగు పతకాలు సాధించి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారుల మధ్య జరిగిన తీవ్ర పోటీలో మాధవి తన ప్రతిభను చాటారు. టేబుల్ టెన్నిస్ జి.ఓ. 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రజత పతకం సాధించగా, జి.ఓ. 40 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్, ఎన్‌జి.ఓ. మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. బ్యాడ్మింటన్ జి.ఓ. 50 ప్లస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మరో కాంస్య పతకం సాధించారు. ఒకే జాతీయ స్థాయి పోటీల్లో రెండు భిన్న క్రీడల్లో నాలుగు పతకాలు సాధించడం విశేషమని పోలీసు అధికారులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో బిజీగా ఉంటూనే క్రీడల్లోనూ ప్రతిభ చాటడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. హుజూరాబాద్ ఏసీపీ మాధవిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఉన్నతాధికారులు అభినందించారు.

# ఇస్రో శాస్త్రవేత్తగా బెజ్జంకి యువకుడు

బెజ్జంకి, మే 16: సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన ఒజ్జపల్లి శ్రీమాన్ భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో శాస్త్రవేత్తగా ఎంపికై అరుదైన ఘనత సాధించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగయ్య కుమారుడైన శ్రీమాన్ చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచినట్లు స్థానికులు తెలిపారు. కఠోర శ్రమతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇస్రోలో శాస్త్రవేత్తగా ఎంపిక కావడంతో గ్రామస్థులు, ఉపాధ్యాయులు, మిత్రులు శ్రీమాన్‌ను అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి దేశ అత్యున్నత శాస్త్రీయ సంస్థలో స్థానం సంపాదించడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లి శకుంతలకు గుండెపోటు

## హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స



హైదరాబాద్, మే 16: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తల్లి శకుంతలకు గుండెపోటు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఆమెను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించి గచ్చిబౌలిలోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు శకుంతలకు గుండెకు స్టంట్ వేసి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆసుపత్రికి చేరుకుని తల్లి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం శకుంతల ఆరోగ్య పరిస్థితి వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బెజ్జంకిలో ఘనంగా రసమయి జన్మదిన వేడుకలు



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో మానకొండూర్ మాజీ శాసనసభ్యులు , తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో రసమయి బాలకిషన్ చేసిన సేవలను, ఉద్యమం కోసం ఉద్యోగాన్ని వదిలిపెట్టిన త్యాగాన్ని గుర్తు చేసుకుని, నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ శ్రేణులను సమన్వయపరుస్తూ , ప్రజా సమస్యలపై గల మెత్తె నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ పెద్దన్న, వివిధ గ్రామాల కార్యకర్తలు, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బక్రీద్ నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ అప్రమత్తం

## సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు.. తనిఖీలు ముమ్మరం



కరీంనగర్, మే 15: రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణా నివారణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం అర్ధరాత్రి మగ్దూంపూర్ చెక్‌పోస్టును సీపీ గౌష్ ఆలం స్వయంగా పరిశీలించారు. తనిఖీల సమయంలో లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ సదుపాయాల కొరత ఉన్నట్లు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం నుంచి ప్రతి చెక్‌పోస్టులో టార్చ్‌లైట్లు, ఎల్ఈడీ బాటన్లు, విజిల్స్, సీసీటీవీ కెమెరాలు, కమ్యూనికేషన్ బేస్ సెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సీపీ స్పష్టం చేశారు. రాత్రివేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే తనిఖీలు ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు

## గ్రంథాలయాన్ని ఉద్యోగ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతాం: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, మే 16: కరీంనగర్ జిల్లాలో యువతకు హైదరాబాద్ స్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన శిక్షణ అందించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయం ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని పేర్కొన్న కలెక్టర్, యువతలో రీడింగ్ కల్చర్ మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ నూతన భవనం త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానానికి కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి కలిగినదని పేర్కొన్నారు. గ్రంథాలయాన్ని నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పుస్తక పఠనం జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను విద్యార్థి దశలో నిత్యం పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించగా, విద్యార్థుల సౌకర్యార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ అందించిన 8 కూలర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, మే 16: మక్కల కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కల బస్తాలను వెంట వెంటనే గోదాంలకు తరలించి భద్రపరచాలని సూచించారు. శుక్రవారం జమ్మికుంట మార్కెట్ యార్డులోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎదురవుతున్న సమస్యలు, గన్ని బ్యాగుల లభ్యత, రవాణా సౌకర్యాలు, రోజువారీ కొనుగోలు పరిమాణంపై అధికారులను ప్రశ్నించారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం చేయవద్దని స్పష్టం చేసిన కలెక్టర్, రైతుల కష్టం పంట రూపంలో వస్తుందని, అందువల్ల నిర్లక్ష్యానికి తావు ఉండకూడదన్నారు. లోడ్ చేసిన బస్తాలను వెంటనే గోదాంలకు తరలించి, నిల్వ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డు సమీపంలోని గోదాంను కూడా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ నిల్వ చేస్తున్న మక్కల బస్తాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి బస్తాను సురక్షితంగా నిల్వ చేసి ఎప్పటికప్పుడు లిఫ్టింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న, హుజూరాబాద్ ఆర్డీవో కే. రమేష్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ షహబుద్దీన్, తహసీల్దార్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన ధరల పెంపుతో ప్రజలపై భారాలు

## బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి: గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్, మే 16: పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఇంధన ధరల పెంపుతో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి ప్రజల జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటోందని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం రవాణా రంగంతో పాటు అన్ని రంగాలపై పడుతూ ప్రజలపై అదనపు భారంగా మారుతోందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం అన్యాయమని హరిప్రసాద్ ఆరోపించారు. ప్రజలు పొదుపు చేయాలని, కాన్వాయ్‌లు తగ్గించాలని నీతులు చెప్పే ప్రధాని, మరోవైపు ఐదు రోజుల విదేశీ పర్యటనకు హంగు ఆర్భాటాలతో వెళ్లడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజలు ఏం తినాలి, ఏం కొనాలి అని సూచనలు చేసే కేంద్ర ప్రభుత్వం, ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాలపై మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఇంధన ధరల పెంపుతో కార్మికులు, వ్యాపారులు, రవాణా రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. దేశ ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టేసి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇలాంటి విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని గుంజపడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు.



# పెట్రో ధరల పెంపుతో సామాన్యుడిపై భారాలు

## ధరలను వెంటనే నియంత్రించాలి: సీపీఐ నేత తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ, మే 16: పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ హనుమకొండలో సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాళోజి సెంటర్‌లో ఆటోలను తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెట్రో ధరల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతోందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇంధన ధరల పెరుగుదల మరింత కష్టాలను తెచ్చిపెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా చార్జీలు, కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు మరింత పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను కూడా భారీగా పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, బి. విజయసారథి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com